ప్రకాశం జిల్లా తేది:30.04.2024

**ఎన్నికల నియమ నిబంధనలకు అనుగుణంగా పాదర్శకత, నిష్పక్షపాతంతో విధులు నిర్వర్తించాలి మరియు ఎన్నికల కోడ్ అమలు, పాటించాల్సిన నియమాలు, పోలీస్ శాఖ తరుపున చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో సమావేశం నిర్వహించిన గుంటూరు రేంజ్ ఐ.జి శ్రీ సర్వ శ్రేష్ట త్రిపాఠి ఐపిఎస్ గారు**

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ అమలు, డ్యూటీల విషయంలో పాటించాల్సిన నియమాలు, పోలీస్ శాఖ తరుపున ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలపై ప్రకాశం జిల్లాలోని పోలీస్ అధికారులతో గుంటూరు రేంజ్ ఐ.జి శ్రీ సర్వ శ్రేష్ట త్రిపాఠి ఐపిఎస్ గారు మరియు ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ గరుడ్ సుమిత్ సునీల్ ఐపియస్ గారు మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో గుంటూరు రేంజ్ ఐజి గారు మాట్లాడుతూ ఎన్నికలు సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, పోలీసు అధికారులు, సిబ్బంది ఎన్నికల ప్రవర్తనా నియమావళి (MCC) ని పాటిస్తూ పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల్లో ఓటర్లు స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకునేలా చూడాలన్నారు. ఫ్రీ & ఫెయిర్ ఎన్నికలు నిర్వహించడానికి అధికారులందరూ సమిష్టిగా సమర్ధవంతంగా పనిచేయాలని సూచించారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి ఉంటుందని అధికారులను హెచ్చరించారు.

గ్రామాల్లో ముఖ్యమైన కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, గ్రామాలను సందర్శించాలని, ఎన్నికల కోడ్ పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల్లో శాంతికి విఘాతం కలిగించే ట్రబుల్ మాంగర్స్, గత ఎన్నికల ఎలక్టోరల్ ఆఫెండర్లు మరియు నేర చరిత కల్గిన వారిని బైండోవర్ చెయ్యాలని మరియు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు.

జిల్లాలో ప్రతి పోలింగ్ స్టేషన్ల సందర్శించాలని, అక్కడ ప్రణాళికాబద్ధమైన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో జిల్లా ఎలక్షన్ మేనేజ్మెంట్ ప్లాన్ ప్రకారం పటిష్ట బందోబస్తు, కేంద్ర సాయుధ బలగాల మోహరింపుతో తగిన భద్రతపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో నగదు, మద్యం మరియు ఇతర వస్తువుల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఎవరైనా ఎన్నికల కోడ్ ఉల్లంఘించినా, చట్ట వ్యతిరేఖ చర్యలకు పాల్పడినా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ ASP అశోక్ బాబు, డిఎస్పీలు, సీఐలు, ఎస్సైలు మరియు తదితరులు పాల్గొన్నారు.




POLICE
